

# ఈవీల ఉత్పత్తికి బ్రేక్!

## చైనా నుంచి ఆగిన రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్

న్యూఢిల్లీ, జూన్ 10: సెమీకండక్టర్ సంక్షోభం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న దేశీయ ఆటో పరిశ్రమను మరో ఉపద్రవం ముంచెత్తబోతున్నాదా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. తమ దేశంలో లభించే అరుదైన రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంతో ప్రపంచవ్యాప్తంగా వీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ తాజా పరిణామంతో వాహన ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపి భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈవీ విస్తరణ లక్ష్యాలను దెబ్బపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశీయ ఆటోమోటివ్ తయారీదారులు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ వాహన ఉత్పత్తిలో నిమగ్నమైన వారు అరుదైన భూ అయస్కాంతాల కొరత కారణంగా ఈ ఏడాది జూలై నాటికి తమ ఈవీ వాహనాల ఉత్పత్తిని నిలిపివేయక తప్పదని పరిశ్రమ వర్గాలు సూచించాయి.

### ఏమిటీ అరుదైన భూ అయస్కాంతం?

అధునాతన వాహనాలు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ వాహనాలు, హైబ్రిడ్‌లకు అరుదైన భూ అయస్కాంతాలు అత్యంత అవసరం. ఎలక్ట్రిక్ మోటర్లు, బ్రేకింగ్ సిస్టమ్, పవర్ స్టీరింగ్, సమర్థవంతంగా పనిచేయడం కోసం బలమైన ఆయస్కాంత శక్తిపై ఆధారపడే ఇతర సిస్టమ్‌లకు ఈ భూ అయస్కాంతం తప్పనిసరి. ప్రస్తుతం ప్రపంచ దేశాలకు 90 శాతానికి పైగా చైనా నుంచే ఇవి సరఫరా అవుతున్నాయి. కొన్ని అరుదైన మిశ్రమ లోహాలు, శాశ్వత ఆయస్కాంతాల ఎగుమతిపై ఈ ఏడాది ఏప్రిల్‌లో చైనా కఠిన నిబంధనలు విధించింది. జాతీయ భద్రతా ఆందోళనల కారణంగా ఈ చర్యలు తీసుకున్నప్పటికీ, అమెరికా విధించిన ప్రతీకార సుంకాలకు ప్రతిస్పందనగా ఈ చర్య తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.

# ఈక్విటీ ఫండ్లకు తగ్గుతున్న గిరాకీ

న్యూఢిల్లీ/ముంబై, జూన్ 10: దేశీయ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల (ఎంఎఫ్)కు గిరాకీ తగ్గిపోయింది. గత నెలలో వచ్చిన పెట్టుబడులు 13 నెలల కనిష్ఠానికి దిగజారాయి. మే నెలలో రూ.19,013 కోట్లకు పరిమితమయ్యాయి. 2024 ఏప్రిల్ తర్వాత ఈ స్థాయిలోనే ఉండటం ఇదే తొలిసారి. నాడు రూ.18,917 కోట్లు వచ్చాయి. కాగా, ఈసారి లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ ఫండ్స్ అన్నింటిలోకి ఇన్వెస్ట్‌మెంట్లు పడిపోవడం గమనార్హం. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడమే కారణమని మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. అలాగే సూచీలు కన్సాలిడేషన్ దశలోకి వెళ్తుండటం కారణమేనంటున్నారు.

**ఈక్విటీ ఎంఎఫ్‌ల్లోకి నానాటికి క్షీణిస్తున్న పెట్టుబడులు**


| నెల | పెట్టుబడులు (రూ.కోట్లలో) |
|---|---|
| డిసెంబర్ (2024) | 41,156 |
| జనవరి (2025) | 39,688 |
| ఫిబ్రవరి | 29,303 |
| మార్చి | 25,082 |
| ఏప్రిల్ | 24,269 |
| మే | 19,013 |

### వరుసగా ఐదో నెల

ఈక్విటీ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు క్షీణించడం వరుసగా ఇది ఐదో నెల. ఇక ఈ ఏడాది ఏప్రిల్‌తో పోల్చితే మే నెలలో దాదాపు 22 శాతం పతనం కనిపిస్తున్నట్టు మంగళవారం భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ) తెలిపింది. ఈక్విటీ ఎంఎఫ్‌ల్లోకి నెలవారీగా ఎంతోకొంత పెట్టుబడులు రావడం మాత్రం ఇది (మే) 51వ నెల.

### సిప్‌లకు ఆదరణ

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కు ఇన్వెస్టర్లలో ఆదరణ బాగానే కనిపిస్తున్నది. మే నెలలో రూ.26,688 కోట్లు వచ్చాయి. ఏప్రిల్‌లో రూ.26,632 కోట్లుగా నమోదయ్యాయి.




**మే నెలలో పెట్టుబడుల తీరిది..**

- ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌ల్లోకి అత్యధికంగా రూ.3,841 కోట్ల పెట్టుబడులు.
- ఈక్విటీ ఆధారిత సేవింగ్ స్కీముల నుంచి రూ.678 కోట్ల పెట్టుబడులు ఉపసంహరణ.
- వాల్యూ ఫండ్స్‌ల నుంచి రూ.92 కోట్లు, డివిడెండ్ ఈల్డ్ ఫండ్స్‌ల నుంచి రూ.21 కోట్లు ఔట్.
- లార్జ్‌క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.1,250 కోట్లు వచ్చాయి. ఏప్రిల్‌లో రూ.2,671 కోట్లు పోయాయి.
- మిడ్‌క్యాప్ ఫండ్స్ నుంచి రూ.2,808 కోట్లు వెనక్కి.
- స్మాల్‌క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.3,214 కోట్లు రాక.
- రూ.292 కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించిన గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్).
- డెట్ ఫండ్స్‌ల నుంచి రూ.15,908 కోట్లు ఔట్.

## సెన్సెక్స్ లాభాలకు బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ నష్టపోగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ స్వల్పంగా లాభపడింది. సెన్సెక్స్ 53.49 పాయింట్లు పడిపోయి 82,391.72 వద్ద ముగిసింది. అయితే 1.05 పాయింట్లు పెరిగి 25,104.25 వద్ద నిఫ్టీ నిలిచింది. నిజానికి అంతకుముందు 4 రోజులపాటు రెండు సూచీలు లాభాల్లోనే స్థిరపడ్డ విషయం తెలిసిందే. దీంతో వరుస లాభాలకు బ్రేక్ పడినట్టైంది. కాగా, ఐటీ, యుటిలిటీస్, పవర్, టెక్నాలజీ, హెల్త్‌కేర్, కమోడిటీస్ షేర్లు పెరిగాయి. రియల్టీ, టెలికం, ఆర్థిక సేవలు తదితర రంగాల షేర్లు నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 0.33 శాతం, స్మాల్‌క్యాప్ 0.04 శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్ షేర్లలో ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ, ఆర్ఐఎల్ షేర్లు నష్టపోయాయి.

# నయా అపాచీ ఆర్‌టీఆర్ 200

**ధర రూ.1,53,900**

చెన్నై, జూన్ 10: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టీవీఎస్ మోటర్ కంపెనీ..తాజాగా 2025 టీవీఎస్ అపాచీ ఆర్‌టీఆర్ 200 4వీ మోటర్‌సైకిల్‌ను పరిచయం చేసింది. అడ్వాన్స్ టెక్నాలజీ, సూపీరియర్ పనితీరు, భద్రత ప్రమాణాలను మెరుగుపరిచి ఈ బైకును తీర్చిదిద్దినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా కంపెనీకివున్న అవుట్‌లెట్లలో లభించనున్న ఈ బైకు ధర రూ.1,53,900గా నిర్ణయించింది. దేశీయ మార్కెట్లోకి అపాచీ బైకులు అడుగుపెట్టి 20 ఏండ్లు పూర్తైనట్టు, ఇప్పటి వరకు 60 లక్షల యూనిట్ల బైకులు దేశీయ రోడ్లపై దూసుకుపోతున్నాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.



# రాష్ట్రంలోకి 2 వేల కోట్ల పెట్టుబడులు

## ముందుకొచ్చిన యూఏఈ కంపెనీలు
## కొత్తగా 5వేల మందికి ఉద్యోగావకాశాలు




హైదరాబాద్, జూన్ 10(నమస్తే తెలంగాణ): పెట్టుబడులు ఆకట్టుకోవడంలో రాష్ట్రం దూసుకుపోతున్నది. తాజాగా యూఏఈకి చెందిన శైవ గ్రూపు, తారనిస్ క్యాపిటల్‌లు సంయుక్తంగా రూ.2,125 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు రాష్ట్రానికి చెందిన ఐదు స్థానిక కంపెనీలతో ఈ రెండు అరబ్ సంస్థలు అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. ఈ పెట్టుబడులతో కొత్తగా 5 వేల మందికి పైగా తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. వీటిలో శైవ గ్రూపు, తారనిస్ క్యాపిటల్ సంయుక్తంగా రివిలేషన్ బయోటెక్‌లో రూ.1,360 కోట్లు పెట్టుబడులు పెట్టబోతుండగా.. మనాకిన్ బయో రూ.340 కోట్లు, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ అడ్వైజర్స్ రూ.80 కోట్లు, ఎగ్జిజెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ రూ.90 కోట్లు, యెంత్రా టెక్ కంట్రోల్స్ రూ.255 కోట్ల మేర పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయని మంత్రి చెప్పారు. దీంతో పాటు వచ్చే మూడేండ్లలో బయోటెక్, ఏఐ, డాటా సెంటర్, డిఫెన్స్, ఎనర్జీ, ఫిన్‌టెక్ తదితర రంగాల్లో రూ.24 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు శైవ, తారనిస్ క్యాపిటల్ సంసిద్ధత వ్యక్తం చేసినట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు. అలాగే ఈ రెండు సంస్థలు వచ్చే మూడేండ్లలో బయోటెక్ రంగంలో తినుబండారాల్లో చక్కెర శాతాన్ని తగ్గించడం, యాంటీ డయాబెటిక్, ఫుడ్ మేనేజ్‌మెంట ఉత్పత్తులు, ఫోర్త్ సిటీ, ఏఐ సిటీ రంగాల్లోవున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సంసిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి శైవ గ్రూపు చైర్మన్, సీఈవో అమిత్ జగన్నాథ్ వర్మ, తారనిస్ క్యాపిటల్ సీఈవో నికోలస్ ఎస్.బింగ్ హామ్, రివిలేషన్స్ బయోటెక్ ఎండీ రవిచంద్ర బీరం, మనాకిన్ బయో డైరెక్టర్ జశ్వంత్ ప్రణవ్ యతిరాజం, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ అడ్వైజర్స్ సీఈవో సంకర్ష్ చందా, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ డైరెక్టర్ పాండురంగా రావు తదితరులు హాజరయ్యారు.

# మోసపూరిత పెట్టుబడులు

- ఎంసీఏలో మనకిన్ బయో నమోదవ్వలేదు
- ఆ సంస్థ రూ.340 కోట్ల పెట్టుబడి అనుమానాస్పదమే
- నష్టాల్లో యెంత్రా టెక్ కంట్రోల్స్
- అయినా రూ.255 కోట్ల పెట్టుబడి?
- బీఆర్ఎస్ అధికార ప్రతినిధి క్రిశాంక్ సంచలన ఆరోపణలు



హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పెట్టుబడులను ప్రకటించి ప్రజలను వంచిస్తున్నదని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి క్రిశాంక్ ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో గోడాడి ఇండియా, స్వచ్ఛ్ బయో, వాల్ష్ కర్రా, ఉర్సాలాంటి సంస్థల పేరుతో అనుమానాస్పద పెట్టుబడులు ప్రకటిస్తున్నదని మండిపడ్డారు. మనకిన్ బయో సంస్థ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసీఏ)లో కూడా రిజిస్టర్ కాలేదని పేర్కొన్నారు. ఎలాంటి నిర్దిష్ట వివరాలు లేకుండా ఒక మోసపూరిత వెబ్‌సైట్ ఈ ఏడాది మార్చి 16న సృష్టించారని ఆరోపించారు. ఆర్థిక పారదర్శకతలేని ఈ కంపెనీ రూ.340 కోట్ల పెట్టుబడి చేస్తున్నామని ప్రకటించడం అనుమానస్పదంగా ఉందన్నారు. నష్టాలను నమోదు చేస్తున్న యెంత్రా టెక్ కంట్రోల్స్ కంపెనీ రూ.255 కోట్ల పెట్టుబడి ఎలా పెట్టగలదు..? అని క్రిశాంక్ ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంపై త్వరలో కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్తామన్నారు.


YENTRA TECH CONTROLS PRIVATE LIMITED
CIN - U74900TG2014PTC095623
Regd. Office: Ground Floor, Plot No 131, Road No 74 Jubilee Hills, Hyderabad, Telangana, India, 500033
rohit@yentra.org

DIRECTORS' REPORT

Dear Members,

Your directors have pleasure in presenting the 9th Annual Report of the Company together with the Audited Statements of Accounts for the financial year ended 31st March 2024.

1. FINANCIAL SUMMARY OR PERFORMANCE OF THE COMPANY:

The Net Financial Performance of the operations for the year are detailed herein under:

| Particulars | For the year ended 31st March 2024 (Rs) | For the year ended 31st March 2023 (Rs) |
|---|---|---|
| Total Income | - | |
| Depreciation | 233582.43 | 159348.21 |
| Expenditure(Excluding Depreciation) | 41033 | 2968504 |
| Profit before Tax | (274615.43) | (3127852.21) |
| Current Tax | | |
| Deferred Tax | 40025.27 | 45288.26 |
| Tax of earliers Years | | - |
| Profit/(loss) after Tax | (234590.16) | (3173140.47) |
| Earnings Per Share ( in Rs) | (23.46) | (317.31) |

2. OPERATIONS:

During the year, the company there is no turnover/revenue from operations of against the previous year.

3. TRANSFER TO RESERVES:

During the year under review the company has transferred loss amount of Rs. (234590.16) to the reserves.

4. DIVIDEND:

No dividend was declared during the period.




## హైదరాబాద్‌లో ఆల్‌కార్గో గతి ఎయిర్ డెలివరీ సేవలు

ముంబై, జూన్ 10: లాజిస్టిక్, సరఫరా సేవల సంస్థ ఆల్‌కార్గో గతి లిమిటెడ్..డైరెక్ట్ ఎయిర్ సర్వీసులను మరో ఎనిమిది నగరాలకు విస్తరించింది. కేవలం 24 గంటల్లో డెలివరీ చేయడానికి ఈ ప్రత్యేక సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఈ సర్వీసులను హైదరాబాద్‌తోపాటు ముంబై, పుణె, కోల్‌కతా, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా 34 కమర్షియల్ ఎయిర్‌పోర్ట్స్‌తో అనుసంధానం కావడానికి సంస్థ..ఎయిర్ ఎక్స్‌ప్రెస్‌తో ఒప్పందాన్ని కూడా కుదుర్చుకున్నది.

## ఐపీవోకి నాలుగు సంస్థలు

న్యూఢిల్లీ, జూన్ 10: దేశీయ ఈక్విటీ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి నాలుగు సంస్థలు సిద్ధమవుతున్నాయి. వీటిలో వ్యాటర్ ప్యూరిఫైర్ కంపెనీ కెంట్ ఆర్‌వో సిస్టమ్స్‌తోపాటు కారంతర ఇంజినీరింగ్, మంగల్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్, విద్యా వైర్స్‌ల ఐపీవోకి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వాటాల విక్రయం ద్వారా ఈ నాలుగు సంస్థలు కనిష్టంగా రూ.2,500 కోట్ల నిధులను సేకరించాలనుకుంటున్నాయి.

# పరిహారం కోసం పోరుబాట

## పాత గ్రామాల్లోనే గుడిసెలు వేసుకున్న గిరిజనులు



గుడిసెలు వేసుకుంటున్న గిరిజనులు

కడెం, జూన్ 10 : ఉడుంపూర్ పంచాయతీ పరిధిలోని మైసంపేట, రాంపూర్ గ్రామాలను అటవీ శాఖ ఆధ్వర్యంలో మైదాన ప్రాంతానికి తరలించి వారికి పునరావాసం కల్పించిన విషయం తెలిసిందే. గతేడాది ఏప్రిల్‌లో కొత్తమద్దిపడగ సమీపంలో నిర్మించిన పునరావాస కాలనీకి తరలించారు. అక్కడే వారికి ఇండ్ల నిర్మాణం చేపట్టి అప్పగించారు. అదే గ్రామ సమీపంలో సాగు భూమిని కేటాయించారు. కానీ.. అక్కడ వారికి వసతులను కల్పించకపోవడంతో వారి సమస్యలను అనేక సార్లు కలెక్టర్, ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ సమస్య తీరకపోవడంతో చేసేదేమిలేక తమ పాత గ్రామాలకు వెళ్లిపోతామని నిర్ణయించుకున్నారు. ఈ రెండు గ్రామాలకు చెందిన 142 మంది గిరిజన కుటుంబాలను ఎంపిక చేసి వారికి రెండు రకాల పరిహారాలను అందించారు. అందులో 48 మందికి రూ.15 లక్షల ఆర్థిక పరిహారం తీసుకునేందుకు ఒప్పుకున్నారు. మిగత 94 మందికి పునరావాస గ్రామంలో ఇండ్లను నిర్మించి మద్దిపడగ సమీపానికి తరలించారు. వీరికి ఇండ్లతోపాటు, 276 ఎకరాల వ్యవసాయ భూమిని కేటాయించారు. రూ.15 లక్షల పరిహారం తీసుకునేందుకు ఆసక్తి చూపిన బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో డబ్బులు ఇవ్వలేదు. మిగతా డబ్బుల కోసం గిరిజనులు కాళ్లు అరిగేల తిరిగిన వారిని పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సాగు భూమి కేటాయించి ఏడాది గడుస్తున్న ఆ భూమిని ఇప్పటికీ చదునుచేసి అప్పగించలేదు. కొంత మేరనే చదును చేయగా, ఈ వానకాలం పంట వేసుకునేందుకు ఎదురు చూసిన గిరిజనులకు వారి కళ నేరవేరలేదు. దీంతో వారి పాత గ్రామాలకే వెళ్లి అక్కడే నివాసముంటూ వారి భూములను సాగు చేసుకుందామని నిర్ణయించుకున్నారు. ఏడాది క్రితం పునరావాస గ్రామానికి వచ్చిన చేతికి పట్టాలు రాక, రుణాలు అందక రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోలేకపోయారు. సాగు భూమిని వదులుకుని వస్తే అక్కడ సాగు భూమిలేక, పంటలు సాగు చేయకోలేక కూలీలుగా మారి తినడానికి ఇబ్బందిగా మారిన దుస్థితి నెలకున్నది. పాత గ్రామాలకే వెళ్లి అక్కడే నివాసముంటామని నిర్ణయించుకుని ఒక్కొక్కరిగా వెళ్లి గుడిసెలు వేసుకుంటున్నారు. గిరిజనులు గుడిసెలు వేసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని వారితో మాట్లాడే ప్రయత్నం చేయగా, తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ఉంటామని అధికారులకు తెలిపారు. అయితే ఈ విషయాన్ని ఉడుంపూర్ ఎఫ్ఆర్వో అనిత నిర్మల్ డీఎఫ్‌వోకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

బోథ్, జూన్ 10: రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని టీవీటీ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఆర్ఐ శ్యాం సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, జూన్10: ఇంద్రవెల్లి మండలంలోని అంజి గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సును ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ సందర్శించారు. రైతులు అందించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, ఆర్ఐ లక్ష్మణ్, అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.



దిలావర్‌పూర్: పడిపోయిన ఇంటి గోడలు



సారంగాపూర్: చేనులో పడిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



సారంగాపూర్: స్వర్ణలో రోడ్డుపై విరిగిపడ్డ చెట్లు

# గాలివాన బీభత్సం

- నేల కొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు,
- ఎగిరిపడిన రేకులు
- పలు చోట్ల నిలిచిన విద్యుత్ సరఫరా



ఇంద్రవెల్లి: ఏమాయికుంటలోని జిన్నింగ్ మిల్లులో ఎగిరిపడిపోయిన రేకులు

జైనథ్/బేల/తాంసి(భీంపూర్)/ఇంద్రవెల్లి/ఉట్నూర్, జూన్ 10 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలోని పలు మండలాలు, పట్టణాల్లో సోమవారం, మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. ఆదిలాబాద్‌లో పలు చోట్లు చెట్లు విరిగిపడగా విద్యుత్ తీగలు ఎక్కడికక్కడ తెగిపోయాయి. ఇంటర్‌నెట్ కేబులు వైర్లు తెగిపోయాయి. పలు ఇండ్ల పైకప్పులు లేచిపోవడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జైనథ్ మండలంలోని ఆకుర్ల గ్రామంలో పలువురు ఇండ్లతోపాటు కుబ మసీద్ షెడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మంగళవారం మాజీ మంత్రి జోగు రామన్న గ్రామాలకు చేరుకొని కూలిపోయిన విఠల్ గౌరి, రౌతు దిగంబర్ ఇండ్లతో పాటు దరి దత్త కిరాణ దుకాణం పూర్తిగా కూలిపోవడంతో ఘటన స్థలాలను పరిశీలించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా చూస్తామన్నారు. భీంపూర్ మండలం అంతర్గాం – అర్లి(టీ) నడుమ ఆర్అండ్ బీ రోడ్డుకు అడ్డంగా చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో గంటలపాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గుబిడి, కరంజి సహా పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయంతో సెల్ ఫోన్లు మూగపోయాయి. ఇంద్రవెల్లి మండలం ఏమాయికుంట గ్రామానికి చెందిన విజయ లక్ష్మి జిన్నింగ్ మిల్లు రేకుల షెడ్డు మొత్తం ఉడిపోయింది. గాలితో రేకులు వ్యవసాయ చేనులోకి ఎగిరిపోయాయి. జిన్నింగ్ మిల్లులో నిల్వ చేసిన పత్తి గింజలు వర్షంతో తడిసి యాజమానికి నష్టం వాటిల్లింది. కేస్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కెస్లాగూడ(ఎం)లోని ప్రభుత్వ పాఠశాలలో రెండు చెట్లు విరిగి పడ్డాయి, విద్యుత్ తీగలు సైతం తెగిపోయాయి. ఆయా గ్రామాల్లో విరిగిన విద్యుత్ స్తంభాలతో పాటు తెగిన తీగలను ఏఈ జాదవ్ రోహిదాస్ ఆధ్వర్యంలో అధికారులు సరి చేసి గ్రామాలకు విద్యుత్ సరఫరా చేశారు. ఉట్నూర్‌లోని శాంతినగర్‌కు చెందిన బింగి నర్సయ్య, నాతరి బాపురావ్ ఇండ్ల రేకులు లేచిపోవడంతో నిత్యావసర సామగ్రితో పాటు దుస్తులు పూర్తిగా తడిసిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించి వారికి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు అంచనా వేశారు.

### నిర్మల్‌లో భారీ వర్షం

నిర్మల్ అర్బన్, జూన్ 10: నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 593.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కుబీర్ మండలంలో 69.4, తానూర్ 28.2, బాసర 31.4, ముథోల్ 29, భైంసా 38.8, కుంటాల 60.8, నర్సాపూర్(జీ) 69.0, లోకేశ్వరం 48.2, దిలావర్‌పూర్ 20.2, సారంగాపూర్ 36.2, నిర్మల్ 50, నిర్మల్ రూరల్ 30.2, సోన్ 11.0, లక్ష్మణచాంద 16.6, మామడ 17.0, పెంబి 13.4, ఖానాపూర్ 6.8, కడెం 5.4, దస్తూరాబాద్ 12.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా జిల్లా వ్యాప్తంగా 31.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

### మున్సిపల్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు..

సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో నిర్మల్‌లోని భాగ్యనగర్, షేక్ సాహెబ్‌పేట్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ రెడ్డి పర్యటించారు. కోర్టు సమీపంలోని రోడ్డులో చెట్లు నేలకు ఒరగడంతో జేసీబీ సహాయంతో తొలగించారు. వర్షపు నీరు నిలిచిన వార్డుల్లో మున్సిపల్ సిబ్బందితో సహాయ చర్యలు చేపట్టారు.

సారంగాపూర్/ దిలావర్‌పూర్/ఖానాపూర్,రూరల్/దస్తురాబాద్, జూన్ 10: సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామ శివారులో ఈదురుగాలులకు రోడ్డుపై చెట్లు విరిగిపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు పడ్డారు. అలాగే పంటచేనులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిపోయింది. గ్రామస్తులు, పిల్లలు కలిసి రోడ్డుపై విరగపడ్డ చెట్లను తొలగించడంతో యథావిధిగా వాహనాలు వెళ్లాయి. ఖానాపూర్ మండలంలో ఇంటి పై కప్పు లేచిపోయింది. విద్యుత్ స్తంభం విరిగి పడడంతో విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందింది. ఈదురు గాలుల బీభత్సంతో వృద్ధురాలికి గాయాలయ్యాయి. దస్తురాబాద్ పాత ఆరోగ్య ఉప కేంద్రం వద్ద భారీ వృక్షం నెలకొరిగింది.



ఆదిలాబాద్ : కలెక్టర్ కార్యాలయం రోడ్డులో తెగిపోయిన విద్యుత్ తీగలు

## అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 10 : నిర్మల్ జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో రెవెన్యూ, అటవీ, విద్యుత్, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మారుమూల గిరిజన, అటవీ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు శాఖలు అటవీ శాఖకు ప్రపోజల్స్ పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులకు అటవీశాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాల్సిన అవసరం ఉందని ప్రతిశాఖ పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డీవో రత్న కల్యాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

## వృద్ధురాలి వద్దకు వచ్చి వాంగ్మూలం తీసుకున్న న్యాయమూర్తి



వృద్ధురాలి వద్ద వాంగ్మూలం తీసుకుంటున్న న్యాయమూర్తి

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 10 : నిర్మల్ కోర్టు ప్రాంగణంలో ఓ వృద్ధురాలు కోర్టు భవనంలోకి వచ్చి వాంగ్మూలం ఇచ్చేందుకు ఇబ్బందిగా ఉండడంతో న్యాయమూర్తే స్వయంగా బయటకు వచ్చి వాంగ్మూలం తీసుకున్నారు. నిర్మల్ కోర్టులో ఓ కేసు విచారణలో భాగంగా సాదు ఇందిరమ్మ అనే వృద్ధురాలు మంగళవారం కోర్టుకు వచ్చింది. లోపలికి వెళ్లి వాంగ్మూలం ఇచ్చేందుకు ఇబ్బంది ఉండడంతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పోరిక రవీందర్ కోర్టు ప్రాంగణంలో ఉన్న వృద్ధురాలి వద్దకు స్వయంగా వచ్చి వాంగ్మూలం తీసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రవీందర్ ఔదార్యాన్ని న్యాయవాదులు, కక్షిదారులు అభినందించారు.

## రౌడీయిజం లేకుండా చేస్తాం

- రౌడీ కైంచి సలీంతో పాటు ఇద్దరి అరెస్ట్
- ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి

ఎదులాపురం, జూన్ 10 : ఆదిలాబాద్ జిల్లాలో రౌడీయిజం లేకుండా చేస్తామని డీఎస్పీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. పలు కేసుల్లో ప్రధాన నిందితుడైన రౌడీ షేక్ సలీం అలియాస్ కైంచి సలీమ్‌తో పాటు మరో ఇద్దరు ముజ్జు, సమీర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు, కత్తులు చూపిస్తూ బెదిరిస్తూ రౌడీయిజం చేస్తే వ్యక్తులను గుర్తించారు. జిల్లాలో రౌడీయిజం చేసే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రౌడీయిజాన్ని అణిచివేయడం ద్వారా ప్రజలు నిర్భయంగా ఉండాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులకు గురి చేసిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచంచారు. జిల్లా ఎస్పీని వాట్సాప్ ద్వారా సంప్రదించాలనుకునే వారు 8712659973 నంబర్‌కు సమాచారం అందించవచ్చని తెలిపారు. వారి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, ఒక ఇన్నోవా కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ కె.ఫణిదర్, ఎస్ఐ విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

## ప్రేమికుల వ్యవహారంతో ఉద్రిక్తత

ఉట్నూర్ రూరల్, జూన్ 10: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని సాలేవాడ(బీ) గ్రామంలో వేర్వేరు కులానికి చెందిన అమ్మాయి, అబ్బాయి ప్రేమించుకోవడంతో ఉద్రిక్తత వాతావరణానికి దారి తీసింది. వారి ప్రేమను ఇరువురు గ్రామ పెద్దలు అంగీకరించకపోవడంతో గ్రామం నుంచి వెళ్లిపోయారు. దీంతో అమ్మాయి కుటుంబ సభ్యులు అబ్బాయి ఇంటి రేకులను కూలగొట్టి సామను తొలగించారు. వారు పోలీసులను ఆశ్రయించగా సీఐ మొగిలి, ఎస్ఐలు మనోహర్, రాములు గ్రామానికి వెళ్లి ఇరు వర్గాలను సముదాయించారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.